
దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి


డీసీకి వినతిపత్రం అందజేస్తున్న వినోద్ చౌగ్లే

జియాగూడ: జియాగూడ మూసీ ప్రాంతంలో పర్యటించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ అహ్మద్ సైఫుల్లా అన్నారు. ఆదివారం జియాగూడ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినోద్ చౌగ్లే కార్యకర్తలతో అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వినద్ చౌగ్లే మాట్లాడుతూ.. జియాగూడ మూసీ పరీవాహక ప్రాంతం కావడం, ఇక్కడే చెత్త డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల దోమల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు. అధికారులు సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జియాగూడ డివిజన్ అధ్యక్షుడు పి.దర్శన్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అన్వితరాణి కూచిపూడి రంగప్రవేశం



గన్‌ఫౌండ్రీ: కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు సుజాత వింజమూరి శిష్యురాలు అన్వితరాణి కూచిపూడి రంగప్రవేశం ఆదివారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఎందరో మహానుభావులు, గోవర్ధనగిరి, భామ ప్రవేశం, దశావతారం, ఐగిరినందిని వంటి పలు అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ దాసరి హరిచందన, ఐపీఎస్ అధికారి శిరీష రాఘవేంద్ర, సినీనటులు జయప్రద, లయ, తిరుమల బ్యాంక్ చైర్మన్ ఎస్.చంద్రశేఖర్, తల్లిదండ్రులు దుర్గ లావణ్య, వంశీమోహన్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

రాజేంద్రనగర్: భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాజేంద్రనగర్ మండల 15వ మహాసభ సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో ఆదివారం ఉదయం జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీద, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కమలమ్మ, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఎ.రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పైమీద మాట్లాడుతూ... రోజు రోజుకూ మహిళలపై హింస పెరుగుతోందని, పురుషాధిక్య సమాజంలో మహిళల పట్ల చిన్న చూపు చూడడం వల్ల సమాజంలో వివక్ష కొనసాగుతున్నదన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం, మహిళల హక్కుల రక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మహిళా సమాఖ్య బలోపేతం చేసి హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆనంద్‌గౌడ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు విజయానంద్‌గౌడ్, ఎం.డి.షఫీ, ఆఫీస్ కార్యదర్శి సత్యం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సీపీఐ నాయకురాలు, పాండు, మొగులయ్య, చింతల్‌మెట్ సయ్యద్, ఖాజా, ఖలీల్, సాబీర్, రామచందర్, సలీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కారకులపై చర్యలు తీసుకోవాలి'

బంజారాహిల్స్: తెలంగాణ స్టేట్ హౌసింగ్ బోర్డు ఉద్యోగి జగదీశ్వర్ మృతి చెందడం బాధకరమని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2 రోజుల క్రితం హౌసింగ్‌బోర్డుకు చెందిన ఓ ఆస్తిని ఖాళీ చేయించాలంటూ ఆదేశాలు జారీ కావడంతో జగదీశ్వర్ అక్కడికి వెళ్లారన్నారు. ఆ ఒత్తిడితో ఆయన గుండెపోటుతో మరణించారని ఆరోపించారు. అధికారుల నుంచి వచ్చిన ఒత్తిళ్లు, ఆ ప్రదేశంలో వ్యక్తుల హింసాత్మక ప్రవర్తన, బౌన్సర్ల ప్రమేయంపై దర్యాప్తు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తమ యూనియన్ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుందని, న్యాయం జరిగేవరకు పోరాడతామన్నారు. త్వరలోనే సంబంధిత మంత్రి, జిల్లా కలెక్టర్, నగర సీపీని కలిసి జగదీశ్వర్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవిస్తామని పేర్కొన్నారు.


వేడుకల్లో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సంతోష్ గుప్తా, మమతా గుప్తా


అమ్మవారికి బోనం తీసుకువస్తున్న ఐఎఫ్‌ఎస్ అధికారి సోని బాలదేవి


ఫరహత్‌నగర్‌లో బోనాలు తీసుకెళ్తున్న భక్తులు


బోనాలు తీసుకెళ్తున్న సిటీ సివిల్ కోర్టు ఉద్యోగులు

అంబరాన్నంటిన బోనాల సంబురాలు


బోనాలతో అజీజ్‌నగర్ భక్తులు


తొట్టెల ఊరేగింపులో మధిర సత్యనారాయణ తదితరులు


అమ్మవారికి మారు బోనం సమర్పిస్తున్న కృష్ణ కుటుంబ సభ్యులు

అబిడ్స్: ఎల్బీస్టేడియంలోని అమ్మవారి ఆలయంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ కోచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల సంబరాలు చేపట్టారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలదేవి అమ్మవారికి బోనాలను సమర్పించారు. రాజ్యసభ ఎంపీ ఎం.అనిల్‌కుమార్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా, సంతోష్ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సత్యవాణి పాల్గొన్నారు.

ఫిలక్‌మాత ఆలయంలో..

డబీర్‌పురా: ఫర్హత్‌నగర్‌లోని ఫిలక్‌మాత ఆలయంలో ఆదివారం భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం ఘటం ఊరేగింపు నిర్వహించారు. ఈ నెల 28న అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రూప మహేందర్, నారాయణ, నరసింహ, నరేందర్, మహేందర్, రమేశ్, సాగర్ పాల్గొన్నారు.

సిటీ సివిల్ కోర్టు ఉద్యోగుల ఆధ్వర్యంలో..

యాకుత్‌పురా: సిటీ సివిల్ కోర్టు న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పురానిహవేలీలోని కోర్టులోని అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించారు. సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి ఎస్. శశిధర్‌రెడ్డి, జాతీయ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బోధ లక్ష్మారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీ సుబయ్య, కార్యదర్శి వీవీ రమణారెడ్డి పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న ఆలయంలో మారు బోనం..

హరిబౌలీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు ఎం. కృష్ణ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి మారు బోనం సమర్పించారు. ముందుగా అమ్మవారికి పుష్పార్చన, హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ కార్య నిర్వహక కార్యదర్శి క్రాంతికుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సంజయ్‌నగర్‌లో..

జియాగూడ: సంజయ్‌నగర్ నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం మారు బోనాలు ఘనంగా నిర్వహించారు. అజీజ్‌నగర్‌కి చెందిన భక్తులు ప్రతి ఏటా మారు బోనాలను అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ ప్రతినిధి రావుల శ్రీనివాస్‌రావు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇమాంపురాలో..

ఇమాంపురాలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం మారు బోనాలను ఇమాంపురా నవభారత సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


వేడుకల్లో సైదాబాద్ కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న డీసీపీ చైతన్యకుమార్

పురానాపూల్ నుంచి తొట్టెల ఊరేగింపు అమ్మవారికి సామూహిక బోనాలు, ఒడి బియ్యాలు సమర్పించారు. సంఘం ప్రతినిధులు వినయ్‌కుమార్, జస్వంత్‌కుమార్, బాలకిషన్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కనుల పండువగా ముత్యాలమ్మ బోనాలు..

చార్మినార్: చంచల్‌గూడ టూ బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీలోని ఆదివారం జరిగిన ముత్యాలమ్మ బోనాల జాతరలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ పాల్గొని పట్టు వస్త్రాలు అందజేశారు. కార్పొరేటర్లు అరుణారవీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జీ, జలమండలి సీజీఎం వినోద్ భార్గవ్, మీరాలంమండి ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్యతో పాటు మల్యాల మధుసూదన్ యాదవ్, అనంతోజ్ హన్స్ రాజ్, బుల్లెట్ శ్రీధర్, టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగనాథ్ మాశెట్టి, బీజేపీ సీనియర్ నాయకులు గాదెపాగా బాలకృష్ణ, ప్రతాప్, భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, మాదన్నపేట్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో..

గౌలిపురా: భాగ్యనగర్ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని నల్ల పోచమ్మ ఆలయంలో ఆదర్ల మహేశ్ ఆధ్వర్యంలో మారుబోనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు ఇమానియల్, రాంమూర్తి, ప్రభాకర్, సురేందర్, చంద్రశేఖర్, చిరంజీవి, మధుసూదన్‌రావు, ఆలయ సహాయ కార్యదర్శులు దయానంద్, చంద్రమోహన్, రామదాసు, ఎల్.రమేశ్, ఎం.శివకుమార్, ఆలయ కార్య నిర్వాహక కార్యదర్శులు పి.సుధీర్, పి.రవీందర్, సాయి చింతల్, భార్గవ్ పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు


టూ బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీలో కళాకారులతో బోనం తీసుకువెళ్తున్న భక్తులు


వేడుకల్లో మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

బోనాలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు


అన్ని విభాగాల అధికారులను సన్మానిస్తున్న గోపిశెట్టి రాఘవేందర్, సభ్యులు

యాకుత్‌పురా: బోనాల ఉత్సావాలు వైభవంగా నిర్వహించేందుకు సహరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులకు భాగ్యనగర్ మహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బోనాల ఉత్సవాలు ఘనంగా పూర్తవడంతో ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హరిబౌలీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ ప్రార్థన మందిరంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రోడ్లు, భవనాల, సాంస్కృతి శాఖ, ఇతర విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమన్వయ సహకారం అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు రాఘవేందర్ సభ్యులతో కలిసి అధికారులు, ఆలయాల నిర్వాహకులు, మీడియ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అదనపు డీసీపీ రాందాస్ తేజ, ఛత్రినాక డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్, చార్మినార్ ట్రాఫిక్ ఏసీపీ లక్ష్మణ్, ఛత్రినాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు, ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఇరుగుపొరుగు వారి గురించి తెలుసుకోండి'


మాట్లాడుతున్న ఆసిఫ్‌హుస్సేన్ సోహెల్

గోల్కొండ: ఇరుగుపొరుగు వారి గురించి తెలుసుకుంటూ ఉంటూ ఇతర కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఎసకీనా ఫౌండేషన్ చైర్మన్ ఆసిఫ్‌హుస్సేన్ సోహెల్ అన్నారు. నో యువర్ నైబర్, నో యువర్ కాలనీ అనే అంశంపై ఆదివారం టోలిచౌకీ సూర్యనగర్‌లోని పార్కులో సకీనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవ విలువలు ఇరుగుపొరుగు వారి బాగోగులు స్నేహ బంధాలు తదితర విషయాలపై అవగాహన కల్పించడమే మా లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే తాము ప్రతి కాలనీలో నైబర్‌హుడ్ కమిటీలు వేస్తున్నామన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత ఆరోగ్య శిబిరాలు, కౌన్సిలింగ్ కేంద్రాలు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొహ్మద్, జుబేర్, ఖాలేద్ తదితరులున్నారు.

'క్రీడల్లో దూసుకుపోతున్న తెలంగాణ'


జూనియర్ బాక్సర్లతో మంత్రి వివేక్


గోల్కొండ: క్రీడల్లో తెలంగాణ దూసుకుపోతుందని మంత్రి జి.వివేక్ అన్నారు. ఆదివారం ఆయన షేక్‌పేట్ ఇందిరాగాంధీ కమ్యూనిటీహాల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. గోల్కొండ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు రాజు వస్తాద్, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి రవీందర్, హైదరాబాద్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వినేష్‌బాబు, బాక్సింగ్ కోచ్‌లు శివకుమార్, శశాంక్, సన్నీ, షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులున్నారు.

లక్ష్మణ్ గుప్తాకు వైశ్య రత్న అవార్డు ప్రదానం



గౌలిపురా: హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్తాకు మాత వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ లింగ ప్రకాశ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మిడి శ్రావణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నీలా శ్రీధర్ సరాబు లక్ష్మణ్ గుప్తాకు వైశ్య రత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, వాసవీ కేంద్రం అధ్యక్షుడు కొల్పూరు రమేశ్, కాశెట్టి పాండుగుప్తా, అల్లాడి నాగభూషణం గుప్తా, మ్యాడం దయాకర్ గుప్తా, ఐబీఎంసీ కాలేజీ ప్రిన్సిపాల్ కూర రఘువీర్ గుప్తా, సరాబు ఉదయ్ భాస్కర్ గుప్తా, కటకం శివ కుమార్ గుప్తా, కూనా వెంకట కృష్ణ పాల్గొన్నారు.

ఆలయ ఈఓ పనితీరు మార్చుకోవాలి


మాట్లాడుతున్న సోమారపు జనార్దన్

గోల్కొండ: నానల్‌నగర్ తిరుపల్లి గడ్డలోని శ్రీ కోవెల రంగనాయక స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి సి.వసంత తమను ఆలయంలోకి రావొద్దంటూ హుకుం జారీ చేసిందని ఆలయ కమిటీ మాజీ చైర్మన్, దళిత నాయకుడు సోమారపు జనార్దన్ ఆరోపించారు. ఆదివారం ఆయన నానల్‌నగర్ తిరుపల్లిగడ్డలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గతంలో తాము ఈ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ఈఓ వ్యవహార శైలిపై తాము దేవాదాయ శాఖ కమిషనర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈఓ తన పనితీరు మార్చుకుని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం


గోల్కొండ స్పోర్ట్స్ మీట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో గోల్కొండ స్పోర్ట్స్ మీట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో అత్యాధునిక ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తాను పంపిన ప్రతిపాదనకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే కార్వాన్ నియోజకవర్గంలో ఫుట్‌బాల్, క్రికెట్, బాక్సింగ్, స్విమ్మింగ్ క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గోల్కొండ స్పోర్ట్స్ మీట్ వారు అండర్-17 క్రీడాకారులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి స్పోర్ట్స్ మీట్స్ వల్ల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఆగస్టు 4 నుంచి 9వ తేదీ వరకు గోల్కొండ ఒవైసీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ సయ్యద్ సఫ్దర్‌పాషా తెలిపారు. ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సయ్యద్ రఫత్‌హుస్సేన్, మహ్మద్ అసద్ తదితరులున్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ నేతలు


మన్‌కీ బాత్ వీక్షించిన జగదీష్ యాదవ్ తదితరులు


మన్‌కీబాత్‌లో ఉమామహేంద్ర, నట్రాజ్ నామ్‌దారి తదితరులు


గౌలిపురాలో మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న బీజేపీ నేతలు

జియాగూడ: 2047 వరకు క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతి యువకుడు రాణించాలని ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్‌లో వ్యాఖ్యనించడం ఆదర్శంగా తీసుకుంటామని బీజేపీ జియాగూడ డివిజన్ అధ్యక్షులు జగదీష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం 124వ మోదీ మన్‌కీ బాత్ జియాగూడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దర్పల్లి నర్సింహా, తులసిదాస్, వెంకటేష్, బూత్ స్థాయి అధ్యక్షులు జె.జగదీష్, లక్ష్మణ్, శ్రావణ్, బాబురావు, గుర్రం శివశంకర్, కె.సతీష్ పాల్గొన్నారు.

మోదీ పథకాలు ఇంటింటికీ అందించేందకు కృషి చేయాలి

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ పథకాలు ఇంటింటా అందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమామహేంద్ర పేర్కొన్నారు. గోషామహల్‌లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులతో కలిసి తిలకించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి ఉమామహేంద్ర ప్రసంగించారు. నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో బీజేపీ ఎంతో పటిష్టంగా ఉండేందుకు బూత్ స్థాయి నుంచే కార్యకర్తలు, నాయకులు ప్రతిరోజూ పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాల్‌సింగ్, బోయిని దర్శన్, దళితమోర్చా అధ్యక్షుడు రాజేందర్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు నట్రాజ్‌నామ్‌దారి, ఆనంద్‌లాల్ యాదవ్, దివ్యన్‌సింగ్, రాము, శ్రీకాంత్, సుధాకర్ గౌడ్, అమర్‌సింగ్, అక్షయ్, సాయి పాల్గొన్నారు.

బతుకమ్మ బావి ప్రాంతంలో..

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని బతుకమ్మ బావి ప్రాంతంలోని పోలింగ్ బూత్ నంబర్ 46 కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాస్కర్‌రాజ్, బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షుడు సుమన్ కుమార్ ముదిరాజ్, బీజేపీ నాయకులు గౌతమ్, పలువురు పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.